


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 300 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 9 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-




## మళ్లీ వర్షాలు బాబు కీలక ప్రెస్ మీట్

**- సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు**

**అక్షర విజేత, విజయవాడ**

ఏపీలోనూ హైడ్రా తరహా చట్టం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. బుడమేరు ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల పరిశీలన అనంతరం కలెక్టరేట్ వద్ద చంద్రబాబు మీడియాతో మాట్లాడారు.వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన ఉందని హెచ్చరికలు ఉన్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉందని.. విశాఖ, ఏజెన్సీలో కొండ చరియలు జారీపడే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని చెప్పారు.విజయవాడలో ఎనిమిదో రోజు కూడా బాధితులు వరద నీటిలోనే ఉన్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవాళ కూడా ఆహారం, తాగునీరు అందించామని, కూరగాయలు పంపిణీ చేశామని చెప్పారు.

వరద ప్రాంతాల్లో 260 ట్యాంకర్లు తిరుగుతున్నాయని, 1200 వాహనాల ద్వారా రేషన్ సరకులు సరఫరా చేస్తున్నామని తెలిపారు. వరద ప్రాంతాల్లో 0.51 టీఎంసీల నీళ్లు ఉన్నాయని పేర్కొన్నారు. బుడమేరు ప్రాంతంలో ఇంకా నీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అయినప్పటికీ విజయవాడకు పెద్ద ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. బుడమేరు మళ్లీ పొంగితే కొంత ఇబ్బంది వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. త్వరలోనే ఆపరేషన్ బుడమేరు చేపడతామని పేర్కొన్నారు.ఆక్రమణల తొలగింపునకు పటిష్ట చట్టం తెస్తామని తెలిపారు.

## 10న పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి అక్షర విజేత,**

తిరుచానూరుపద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 10న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుందన్నారు. ఈ కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేసినట్లు వెల్లడించారు. పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 16 నుంచి 18వ తేదీ వరకు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగనున్నాయని అన్నారు. సెప్టెంబరు 15న సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని పేర్కొన్నారు. సెప్టెంబరు 16న పవిత్ర ప్రతిష్ఠ, 17న పవిత్ర సమర్పణ, 18న మహాపూర్ణాహుతి నిర్వహణ ఉంటుందని తెలిపారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన సీఎం చంద్రబాబు



**అక్షర విజేత, విజయవాడ**

రాజ్ భవన్ లో గవర్నర్ తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వక భేటీవరద పరిస్థితులు, సహాయక చర్యలపై

2లో

## మాజీ సీఎం జగన్‌పై మండిపడ్డ మంత్రి లోకేశ్

- బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఫైర్
- సొంత డబ్బుతో మీరు కనీసం పులిహోర ప్యాకెట్ అందించారా?
- 74 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు సాయం చేస్తున్నారని వెల్లడి
- అలాంటి నాయకుడిపై విమర్శలు ఎలా చేస్తున్నారని నిలదీత



**అక్షర విజేత, విజయవాడ**

వరదల్లో చిక్కుకున్న ఆంధ్రులను ఆదుకోవడానికి ఓవైపు 74 ఏళ్ల వయసులోనూ సీఎం చంద్రబాబు కష్టపడుతుండగా.. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి మాత్రం తన ప్యాలస్ లో సేదతీరుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. సహాయక కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న నాయకుడిపై విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని నిలదీశారు. బురద రాజకీయానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ గా మారారని లోకేశ్ విమర్శించారు. ఇలాంటి రాజకీయాలు చేస్తూ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష హోదా అందుకునే హుందాతనం మీకుందా జగన్ అని సూటిగా ప్రశ్నించారు. పాస్ పోర్ట్ సమస్య లేకుంటే జగన్ ఎప్పుడో లండన్ ఎగిరిపోయే వారని అన్నారు. విపత్తులతో ఇబ్బందిపడుతున్న జనాలకు ఏనాడైనా సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ పంచిన చరిత్ర ఉందా అని

## శ్రీశైలం జలాశయం 8 గేట్లు ఎత్తి నీటి విడుదల



2

## విశాఖను వణికిస్తున్న వర్షాలు..

**- ఆ నాలుగు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు**






**అమరావతి అక్షర విజేత,**

ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో విశాఖపట్నంవాసులు భయాందోళనకు గురవుతున్నారు. నగరంలోని గోపలపట్నంలో రామకృష్ణనగర్ కాళీమాత ఆలయం దారిలో కొండచరియలువిరిగిపడ్డాయి. కొండ చరియల ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. ఎంవీసీ కాలనీలోని ప్రధాన డ్రైనేజ్ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండంగా మారడంతో రాగల 24 గంటల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం వర్షాల కారణంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం జిల్లాల్లోని విద్యా సంస్థలకు ముందస్తుగా సెలవు ప్రకటించారు.విశాఖ కలెక్టరేట్‌లో సైక్లోన్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటువిశాఖ కలెక్టరేట్‌లో సైక్లోన్ కంట్రోల్ రూమ్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. విశాఖ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 0891-2590100, 0891-2590102, పోలీసు కంట్రోల్ రూమ్ 0891-2565454, డయల్ 100, 112 కు ఫోన్ చేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లాలోని పలు మండలాల్లోనూ కంట్రోలు రూమ్‌లు ప్రారంభించారు.

### మాజీ సీఎం జగన్‌పై

## మండిపడ్డ మంత్రి లోకేశ్



జగన్ ను లోకేశ్ నిలదీశారు. జగన్ సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందేనన్నారు. అప్పట్లో బుడమేరు ఆధునికీకరణకు చంద్రబాబు రూ.464 కోట్లు కేటాయించారని, పనులు కూడా ప్రారంభించారని లోకేశ్ గుర్తుచేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆ పనులను నిలిపివేశారని, ప్రస్తుత వరదలకు కారణమయ్యారని మండిపడ్డారు. ఆధునికీకరణ, మరమ్మతు పనులను జగన్ ఆపేయగా.. ఆయన పార్టీ నేతలు దాదాపు 600 ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పారు. బుడమేరుకు 2022 లోనే గండి పడినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ గాలికి వదిలేశారని ఆరోపించారు.విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారని చెప్పారు. బుడమేరు పొంగడానికి కారణం జగనేనని, ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని ఆరోపించారు. జగన్ పాలనా వైఫల్యాలు నేడు జనాలను కష్టాల్లోకి నెట్టాయని వివరించారు. సమస్యలన్నీ అధిగమిస్తామని, వరద బాధితులు అందరికీ సాయం అందించే వరకూ టీడీపీ ప్రభుత్వ యంత్రాంగం విశ్రమించబోదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

### శ్రీశైలం జలాశయం

## 8 గేట్లు ఎత్తి నీటి విడుదల

**అమరావతి అక్షర విజేత,** శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహం భారీగా వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు జలాశయానికి చెందిన 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 2.19 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలానికి 1.7 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుందని తెలిపారు.

గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులకు గాను, ప్రస్తుతం 884.80 అడుగుల వరకు నీరు నిల్వ ఉంది. గరిష్ఠ నీటి నిల్వ 215.80 టీఎంసీలకు ప్రస్తుత నీటి నిల్వ 214.36 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుదుత్పత్తి చేసి 64,323 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.


### గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను

## కలిసిన సీఎం చంద్రబాబు

వివరణస్వయంగా పర్యవేక్షించడం పట్ల చంద్రబాబును అభినందించిన గవర్నర్ఏపీ సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఈ మర్యాదపూర్వక భేటీలో... సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వరద పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను గవర్నర్ కు వివరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగా శ్రమించిందని, రాత్రింబవళ్లు నిరంతరం పనిచేసి భారీ స్థాయిలో సహాయ, పునరావాస చర్యలు చేపట్టినట్టు గవర్నర్ కు తెలియజేశారు. దీనిపై గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పందిస్తూ... వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను స్వయంగా సీఎం చంద్రబాబు పర్యవేక్షించడాన్ని అభినందించారు.

## ఏపీలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు

### - వాతావరణశాఖ హెచ్చరిక



**అమరావతి అక్షర విజేత,**
ఏపీలో సోమ, మంగళవారాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. బంగాళాఖాతంతో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండంగా మారిందని, దీని వల్ల రాగల 48 గంటల్లో ఉత్తర, కోస్తా జిల్లాలో వర్షాలు కురుస్తాయన్నారు.

# వరదనష్టంపై శివరాజ్‌తో సీఎం చంద్రబాబు సమీక్ష

ఒకే రోజు అత్యధికంగా 40 సెంటిమీటర్ల వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం వివరించారు. రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని సీఎం చంద్రబాబు తెలిపారు. . తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పరిస్థితిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఏపీలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడున్న మార్గదర్శకాలను సడలించాలని సీఎం కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక మరమ్మత్తులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. శాశ్వత పునరుద్ధరణ పనులకూ తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ సాయం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని సీఎం విన్నవించారు. విపత్తుల సమయంలో ప్రజలకు సాయమందించే విషయంలో పార్టీలు, రాజకీయాలు ఉండవని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు

### నెల్లూరు భక్తులను ఆశీర్వదిస్తున్న

# కదిలే వినాయకుడు..

**నెల్లూరుఅక్షర విజేత,**
నెల్లూరులో కదిలే వినాయకుడు భక్తులను చెయ్యెత్తి ఆశీర్వదిస్తున్నాడు. కళ్లు ఆర్పుతూ, చేయి కదిలిస్తున్నాడు. వినాయక చవితి సందర్భంగా కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఈ ప్రత్యేక విగ్రహాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. బొజ్జ గణపయ్య తన భక్తులను ఆశీర్వదిస్తున్న ఈ దృశ్యం చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు మండపం వద్దకు వస్తున్నారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వచ్చి వినాయకుడి ఆశీర్వాదం తీసుకుని వెళుతున్నారు.36 వేల ముత్యాలతో విగ్రహం..వినాయక చవితి వేడుకలను నిర్వహించడంలో ఇనమడుగు మిక్సెడ్ కాలనీకి చెందిన ఠాగూర్ టీమ్ ప్రత్యేకంగా వ్యవహరిస్తుంది. గత పదేళ్లుగా ఏటా వినాయకుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నారు. ఈసారి 36 వేల ముత్యాలతో 13 అడుగుల ఎత్తుతో కదిలే గణపతి విగ్రహాన్ని తయారు చేశారు. కళ్లు ఆర్పుతూ, చుట్టూ చూస్తూ చెయ్యెత్తి భక్తులను ఆశీర్వదించడం ఈ విగ్రహం ప్రత్యేకత. దీని తయారీ కోసం దాదాపు నెల రోజులు శ్రమించామని, రూ.1.50 లక్షలు ఖర్చయిందని నిర్వాహకులు చెప్పారు. ఐదు రోజుల పాటు పూజలు నిర్వహించాక విగ్రహంలోని ముత్యాలను భక్తులకు పంచిపెడతామని వివరించారు.



## ఇడ్లీల్లో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే..!



బ్రేక్‌ఫాస్ట్ అనగానే సౌతిండియన్ క్లాసిక్స్ ఇడ్లీ, దోశలే ముందుగా అందరికీ గుర్తుకొస్తాయి. పోషకాలతో కూడిన ఈ అల్పాహారాలు గంటల కొద్దీ కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. అయితే ఇడ్లీల్లో మన శరీరానికి శక్తిని అందించే ప్రొటీన్లు ఎంతవరకూ ఉంటాయనే వివరాలను ఆహార నిపుణులు క్రిష్ అశోక్ అందించారు. ఇడ్లీల్లో మినప పప్పు ఉండటంతో ప్రొటీన్ అధికంగా ఉంటుందనే అంచనాలు సరైనవి కాదని ఇవి మనం అనుకునే ప్రొటీన్ హీరోలు కావని అశోక్ చెబుతున్నారు.ఇడ్లీలో ఒకటి నుంచి రెండు గ్రాముల మించి ప్రొటీన్ ఉండదని, ఓ పూరీలో ఉండే ప్రొటీన్‌తో ఇది సమానమని చెప్పారు. ఇడ్లీ పిండిలో తగినంత పప్పు ఉండకపోవడం ప్రధాన కారణమని, ఇడ్లీ పిండిలో మూడొంతులు రైస్, ఓ వంతు మినపప్పు ఉంటుంది. ఇది చాలా తక్కువ పరిమాణమని క్రిష్ అశోక్ చెబుతున్నారు. రెస్టారెంట్స్‌లో పప్పు శాతం ఇంకా తక్కువగా ఉంటుందని అన్నారు. అధిక ధర కారణంగా పప్పులను వారు మరింత తక్కువగా వాడతారని చెప్పారు.పప్పు కూడా ప్రొటీన్‌కు ముఖ్యమైన వనరు కాదని అన్నారు. ఇక ఇడ్లీలో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే ఇడ్లీ పిండిలో రైస్ కంటెంట్‌ను తగ్గించి పప్పును ఎక్కువగా జోడించాలని సూచించారు. ప్రొటీన్ అధికంగా ఉండేందుకు మినపప్పు బదులు సోయాబీన్స్ వాడాలని చెప్పారు. 100 గ్రాముల సోయాబీన్‌లో 36 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. సోయాబీన్‌ను వాడటం ద్వారా ఒక ఇడ్లీలో నాలుగు గ్రాముల ప్రొటీన్ లభిస్తుందని క్రిష్ అశోక్ చెబుతున్నారు.

### ధరలు పెరుగుతున్నా నో ప్రాబ్లం..

### సొంతింట్ల కొనుగోలుకే కస్టమర్ల మొగ్గు..!



దేశ రాజధాని ఢిల్లీ-ఎన్సీఆర్ సహా దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల పరిధిలో ఇండ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశవ్యాప్తంగా సగటున 12 శాతం ధరలు వృద్ధి చెందాయి. ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో గరిష్టంగా 30 శాతం ఇండ్ల ధరలు పెరిగాయని క్రెడాయ్, రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ కొల్లియర్స్, డెటా అనలిటిక్స్ సంస్థ లియాసెస్ ఫోరాస్ సంయుక్త నివేదిక తెలిపింది.ప్రతి ఒక్కరూ సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండటంతో రియల్ ఎస్టేట్ రంగం పాజిటివ్ గా ఉందని క్రెడాయి అధ్యక్షుడు బొమన్ ఇరానీ తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలో ఎస్ఎఫ్టీ ధర ఏడు శాతం వృద్ధితో రూ.10,530 నుంచి రూ.11,290లకు చేరుకుంది. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో 13 శాతం ధరలు పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.6505 పలికితే ఈ ఏడాది తొలి త్రైమాసికంలో రూ.7,355లకు పెరిగింది.ఢిల్లీ తర్వాతి స్థానంలో కర్ణాటక రాజధాని బెంగళూరు నిలిచింది. బెంగళూరులో ఇండ్ల ధరలు 28 శాతం పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.8688 ఉంటే 2024-25లో రూ.11,161లకు చేరాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆరు శాతం ధరలు పెరిగాయి. గతేడాది రూ.7315 పలికిన ఒక ఎస్ఎఫ్టీ.. ఈ ఏడాది రూ.7,745లకు చేరుకున్నది. ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్) పరిధిలోనూ ఆరు శాతం ధరలు పెరిగాయి. ఎంఎంఆర్ పరిధిలో ఒక ఎస్ఎఫ్టీ ధర రూ.19,111 నుంచి రూ.20,275లకు చేరుకున్నది. పుణెలో ఒక ఎస్ఎఫ్టీ ధర 13 శాతం వృద్ధి చెందింది. గతేడాది రూ.8,540 పలికితే ఈ ఏడాది రూ.9,656లకు దూసుకెళ్లింది.ఇక తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ఇండ్ల ధరలు ఫ్లాట్ గా కొనసాగుతున్నాయి. ఇండ్ల ధరలు పెరిగినా సేల్స్ లో వృద్ధి రేటు నమోదవుతుందని లియాసెస్ ఫోరాస్ ఎండీ పంకజ్ కపూర్ తెలిపారు. గత కొన్ని త్రైమాసికాలుగా ఇండ్ల మార్కెట్ ఆరోగ్యకరమైన పురోగతి సాధిస్తోందని కొల్లియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ తెలిపారు. సుస్థిరంగా వడ్డీరేట్లు కొనసాగడంతోపాటు బడ్జెట్ లో రాయితీలు ప్రకటించడంతో హౌసింగ్ మార్కెట్ పుంజుకుంటున్నదన్నారు.

# యూట్యూబ్‌లో చూసి ఆపరేషన్ చేసిన నకిలీ వైద్యుడు.. బీహార్‌లో బాలుడి మృతి

### - వాంతులు అవుతున్నాయని వెళితే ఆపరేషన్ చేశాడంటున్న తల్లిదండ్రులు

తమ అనుమతి కూడా తీసుకోలేదని వెల్లడిబాబు ఆరోగ్యం విషమించగా వేరే ఆసుపత్రికి తరలించే యత్నంమార్గమధ్యలోనే బాలుడు మృతి.. పరారీలో వైద్యుడుబీహార్ లో నకిలీ వైద్యుడు ఒకరు యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేశాడు.. పద్నాలుగేళ్ల బాలుడిపై ఆయన చేసిన ప్రయోగం వికటించింది. బాలుడి ఆరోగ్యం విషమించడంతో అంబులెన్స్ లో వేరే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడు. మార్గమధ్యలోనే బాలుడు చనిపోవడంతో నకిలీ వైద్యుడు పారిపోగా.. మృతదేహంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. బీహార్ లోని సారణ్ జిల్లాలో చోటుచేసుకుందీ దారుణం.. జిల్లా కేంద్రానికి చెందిన 15 ఏళ్ల బాలుడు కృష్ణ కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. పదే పదే వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కుమార్ ను గణపతి హాస్పిటల్ కు తీసుకెళ్లారు.ఆసుపత్రిలో చేర్పించిన కాసేపటికే కుమార్ వాంతులు తగ్గిపోయాయి. అయితే, అక్కడి వైద్యుడు అజిత్ కుమార్ పురి మాత్రం ఆపరేషన్ చేయాలని చెప్పాడు. వాంతులు తగ్గిపోయాయి కదా అని అడిగినందుకు తమపై కేకలు వేశాడని, డాక్టర్ నేనా, మీరా అని ఆగ్రహం వ్యక్తం చేశాడని కృష్ణ కుమార్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఆపై తమ అనుమతి తీసుకోకుండానే యూట్యూబ్ లో చూస్తూ ఆపరేషన్ మొదలు పెట్టాడని వివరించారు. ఆ తర్వాత కృష్ణ కుమార్ పరిస్థితి విషమంగా మారడంతో అంబులెన్స్ లో పాట్నాలోని పెద్దాసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడన్నారు. కొంతదూరం వెళ్లాక కృష్ణకుమార్ చనిపోవడంతో అంబులెన్స్ ను వెనక్కి తిప్పారని చెప్పారు.తిరిగి ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చి మృతదేహాన్ని మెట్లపై వదిలేసి డాక్టర్ అజిత్ కుమార్ పురి పారిపోయాడన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహానికి గురైన బాధితుడి తల్లిదండ్రులు, వారి బంధువులతో కలిసి ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగేంత వరకూ మృతదేహానికి అంత్యక్రియలు చేయబోమని తేల్చిచెప్పారు. కాగా, బాధితుల ఫిర్యాదు మేరకు డాక్టర్ అజిత్ కుమార్ పురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక ఇబ్బందులు

## పడుతున్న ప్రజలు రోగాల బారిన పడిపోతున్నాం

## చర్యలు చేపట్టండి వాపోతున్న ప్రజలు









అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని ఎస్సీ ఏరియా పల్లపుతొట్టి ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఆప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారుడ్రైనేజీ వ్యవస్థ పూడుకుపోవడం ఆక్రమణలకు గురికావడంతో కొద్దిపాటి వర్షానికే నీరు పొంగి పొర్లుతూ డ్రెయిన్ లోని వ్యర్థాలు ఇండ్లలోనికి రోడ్ మీదకు చేరి నిలువ వుంటున్నాయని అనారోగ్యాలు పాలు అవుతున్నామని సమస్య వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు ఇదే పరిస్థితి గ్రామంలో చాలా ప్రాంతాల్లో ఉందిఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి రాణి వివరణ ఇస్తూ ముంపు ప్రాంతాన్ని పరిశీలించామని డ్రైన్ పూడిపోవడం ఆక్రమణలకు గురికావడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

## గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

### బోరు నిర్మాణానికి భూమి పూజ

అక్షర విజేత, ద్వారకా తిరుమల

పాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు గ్రామపంచాయతీ పరిధిలో గల ఎస్సీ కాలనీలో ఆదివారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మంచినీటి బోరు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గత 25 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న త్రాగునీటి కలను సాకారం చేసిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం మంచి నీటి బోర్ నిర్మాణ పనులు ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పూజ చేశారు. పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు. అధికారులు పాల్గొన్నారు.





## గణపతి పూజా కార్యక్రమాలు ప్రారంభం

### పాల్గొన్న గోపాలపురం జనసేన పార్టీ



అక్షర విజేత, దేవరపల్లి.

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంనియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెంగ్రామంలో పలు వినాయక మండపాల్లో ప్రారంభమైన గణపతి పూజలు.ఉమాగణపతి మండపం వద్ద గణనాథుని దర్శనం చేసుకొన్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు. జనసేన పార్టీ దేవరపల్లి మండల అధ్యక్షుడుకె. గణేష్. పో లుమాటి నాని తదితరులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన గణనాథులు

### తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు





అక్షర విజేత కోటనందూరు.

కోటనందూరు మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గ్రామ గ్రామాలలో, వాడవాడలా పిల్లలు, పెద్దలు, అనే తారతమ్యం లేకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసి గణనాధులను ప్రతిష్టించారు. భాద్రపదమాసం చవితి తిథి నుండి తొమ్మిది రోజులపాటు రెండు పూటలా గణనాథుడికి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు, ప్రతిరోజు హరి భజనలు కావించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల అనంతరము శోభాయ మానంగా ఊరేగింపుతో, బాణాసంచా కాల్పులతో, సాంస్కృతి కార్యక్రమాలు, డిజె సౌండ్స్, సన్నాయి మేళం, బ్యాండ్ మేళాలు, యువత డ్యాన్సులతో ఊరేగింపు జరిపి గణేష్ నిమజ్జనం చేస్తారు. అనంతరం అన్న సమారాధన నిర్వహిస్తారు. తేటగుంట క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి సభా పక్ష నేత యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు గణేష్ ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కోటనందూరు టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు శైలజ దంపతులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఈ మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందాం

### ఉజ్వల వాలంటరీ ఆర్గనైజేషన్ డైరెక్టర్ నాగరాజు

అక్షర విజేత కోటనందూరు.

ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఉజ్వల వాలంటీర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ పెదపాత్రుని నాగరాజు అన్నారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో పర్యావరణ నెట్వర్క్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ఉజ్వల వాలంటీర్ ఆర్గనైజేషన్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది. ఈ సందర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ పి నాగరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేక అనర్థాలకు దారి తీస్తుందని, దీనివలన భూమి, నీరు, వాతావరణం కలుషితమవుతుందని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం సామాజిక బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి ఎక్కువ సంవత్సరాలు సమయం పడుతుందని, దీనివలన భూగర్భ జలాలు అడుగంటిపోయి మంచినీరు కొరత ఏర్పడుతుందని, పంటల సాగుకు కూడా భూమి పనికిరాకుండా పోతుందని తెలియజేశారు. ప్లాస్టిక్ లేని



# భారీ వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలని
## అధికార యంత్రాంగాన్నికి ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశం

**అక్షర విజేత కోటనందూరు.**
బంగాళాఖాతం ఏర్పడ్డ వాయు గుండం ప్రభావంతో తుని నియోజకవర్గంలో గత రాత్రి నుంచి ఓం మోస్తరు వర్షం పెడుతూనే ఉంది.ఇవాళ, రేపు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తుని నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే యనమల దివ్య కోరారు.ఇప్పటికే పంపా,తాండవ జలాశయాల నీటిమట్టాలు గరిష్ట స్థాయికి చేరువలో ఉన్నందున ఈరెండు నదుల దిగువున ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.మరో వైపు జలాశయాల ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇన్ ఫ్లోన్ బట్టి అదనపు నీటిని తక్కువ పరిమాణంలో నదుల్లోకి విడుదల చేయాలని సూచించిన ఎమ్మెల్యే దీని వల్ల కొంత వరకు ముంపు నుంచి బయట పడవచ్చున్నారు.పంటలు దెబ్బతినకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జలవనరుల శాఖ అధికారులను ఎమ్మెల్యే దివ్య ఆదేశించారు.అలాగేఅనుకోకుండా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడితే తాండవ,పంపా నదులు పరవళ్ళలతో లోతట్టు ప్రాంతాలు ముంపు బారిన పడే ప్రమాదం ఉందని, అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.అవసరమైతే పునరావాస కేంద్రాలు సిద్దంగాఉంచుకోవాలి రెవిన్యూ,


మున్సిపల్ యంత్రాగాలను ఎమ్మెల్యే దివ్య ఆదేశించారు

# యనమల నమల లెక్క తేల్చారు అధికారులూ నిగ్గు తేల్చండి...
## టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

**అక్షర విజేత కోటనందూరు.**

తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల పారదర్శకుడు.ఆర్థిక వ్యవహారాల్లో మహా దిట్ట. సర్కార్ ఆస్తులు గాని,సొమ్ములు గాని..దళారుల పరం కాకూడదంటారు.అందుకనే వైకాపా పాలకుల హయాంలో లూటీ అయిన ప్రజాధనం,ప్రభుత్వ భూములు అయితే సర్కార్లకు లేదంటే ప్రజలకే చెందాలన్నది యనమల కాన్సెప్ట్.ఇప్పుడు యనమల అదే పనిలో ఉన్నారు.అంతా అనుకున్నట్టు జరిగితే ఇళ్ళ స్థలాలకు భూములు ఇచ్చిన రైతులకు కనకవర్షం కురిసినట్టే.ఫ్రీ ఓల్డ్ భూముల్లో పేదలు ఉంటే సరే సరి.భూబకాసురుల చేతుల్లో ఉంటే మాత్రం ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుంది.ఇది యనమల టార్గెట్.వైకాపా ఐదేళ్ళ పాలనలో తుని నియోజకవర్గ పరిధిలో భూసేకరణ,మట్టి ఫిల్లింగ్, ప్రభుత్వ భూముల దురాక్రమణలు కోకొల్లలు గా జరిగాయి.ఇళ్ళ స్థలాలకు భూసేకరణలో పెద్ద మతలబే జరిగింది.ఎకరా ఒక్కంటికి ప్రభుత్వం 30లక్షల చెల్లించింది.అయితే రైతుకు పప్పు బెల్లం గా 5లక్షలు విదిల్చారు.మిగతా మొత్తమంతా గత పాలకుల ఖజానాకు మళ్ళిందంటున్నారు.ఇక్కడే వైట్ కాలర్ దోపిడీ జరిగింది.మధ్యవర్తులు ముందుగా 5లక్షలు బేరమాడి, ప్రభుత్వం నేరుగా రైతు పేరిట చెల్లించిన మొత్తంలో రైతుకు సంబంధం లేకుండా మధ్యవర్తులు ఒప్పందం కుదుర్చుకుని రైతుకు జిమ్ అయిన మొత్తాన్ని లాగేసుకున్నారన్నది అభియోగం.ఇలా కోట్ల రూపాయలుచేతులు మారాయి.ప్రభుత్వం మారింది.ఈవ్యవహారాన్ని తిరగతోడాని యనమల అంటున్నారు.తన వద్ద ఉన్న చిట్టాను అధికార్ల ముందు ఉంచిన
యనమల వ్యవహారాన్ని నిగ్గు తేల్చాలని అధికార్లను ఆదేశించారు.వదలను బొమ్మాళి అన్నట్టు అవసరమైతే సీఐడి రంగప్రవేశం తప్పదంటున్నారూ యనమల.వాస్తవాలు రూఢీ అయితే దళారుల పాలయిన మొత్తాన్ని ప్రభుత్వం రికవరీ చేసి రైతన్నచేతికందిస్తుంది.ఇదే జరిగితే భూములు ఇచ్చిన రైతుల పంట పండినట్టే.ఇక మట్టి ఫిల్లింగ్ లో కూడ భారీ దోపిడీ జరిగిందంటున్న యనమల ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన వారినుంచి మొత్తాన్ని ప్రభుత్వంరాబడుతుందంటున్నారుఇక ప్రభుత్వ భూములపై వైకాపా పెద్దలు గద్దలా వాలారు.గజం జాగా కనబడితే కబ్జా చేసేసారు.వీటిపై కూడ యనమల దర్యాప్తు నకు ఆదేశించారు.ఫ్రీఓల్డ్ భూములు ఎక్కడెక్కడ ఎంత విస్తీర్ణంలో ఉంది, ఆభూముల పోజిషన్ పై యనమల నివేదికను కోరారు.ఆ భూముల్లో పేదలు ఉంటే నిక్షేపంగా వారినేఉంచాలని భూబకాసుర నుంచి స్వాధీనం చేసుకోవాలని యనమల ఆదేశాలు.దళారులపై రెవిన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగం తప్పదు అంతా స్వాధీనం చేసుకుని రైతులు, పేదలకు న్యాయం చేస్తామని యనమల స్పష్టం చేశారు.నియోజకవర్గంలో 34 కోట్ల మేర దోపిడీ జరిగినట్టు లెక్క తేల్చిన యనమల అక్రమార్కుల నుంచి రికవరీ చేస్తామన్నారు



# గుండెపోటుతో సిపిఐ నాయకుడు మృతి

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి
రాయదుర్గం పట్టణానికి చెందిన సిపిఐ తాలూకా సహాయక కార్యదర్శి గురు స్వామి (55) గుండెపోటుతో మృతి చెందాన సంఘటన ఆదివారం రాయదుర్గంలో చోటుచేసుకుంది వివరాలు మేరకు గురుస్వామి ఉదయం వ్యక్తిగత పని నిమిత్తం బజార్ కు వచ్చాడు పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా బళ్లారి రోడ్డు వద్ద ఒకసారిగా గుండు పోరాటంతో కుప్పకూలాడు స్థానికులు గమనించి చూసుకునేందుకు మృతి చెందాడు రాయదుర్గం తాలూకా సహాయక కార్యదర్శి గురుస్వామి దాదాపు 14 సంవత్సరాలుగా సీపీఐ పార్టీ గా తనదైన శైలిలో ఉద్యమాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల నిరంతరం ఉద్యమాలు నిర్వహించారు మొన్నటి రోజున విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలలో కూడా సేకరించడంలో కూడా పాల్గొనడం జరిగింది ప్రతి ఉద్యమంలోనూ పేద ప్రజల కోసం తన వంతుగా పోరాటాలు నిర్వహించడంలో ఎప్పుడు ముందుండే వ్యక్తి ఆయన సేవలను గుర్తించి కూడా గత సంవత్సరం జరిగిన సిపిఐ తాలూకా మహాసభల్లో తాలూకా సహాయ కార్యదర్శి కూడా ఎన్నుకోవడం జరిగింది ఇలాంటి వ్యక్తిని పార్టీ కోల్పోవడం అయన దహన సంస్కార నిమిత్తం పార్టీ 5600 రూపాయిలు ఆయన కుటుంబీకులకు అందజేయడం జరిగింది అదేవిదంగా ఆయన దేహానికి పార్టీ కండువా కప్పి అయన మృతికి పట్ల సీపీఐ జిల్లా నాయకత్వం రాయదుర్గం సీపీఐ నాయకత్వం వారి కుటుంబం కి ఎల్లవేళలా అండగా ఉంటాము అనీ తెలియజేశారు అనంతరం అయన దేహానికి జోహార్లు అర్పించారు
ఈ సందర్భంగా సిపి తాలూకా కార్యదర్శి నాగార్జున టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు తిప్పేస్వామి నరసింహులు తదితరులు నివాళు లర్పించారు





# ప్రభుత్వం ద్వార మంజూరైన
## ఆర్థిక సహాయం అందజేసిన వసంత



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**
వరదలు వలన ప్రమాద వశాత్తు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వార మంజూరైన ఆర్థిక సహాయం అందజేసిన మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు.విజయవాడ రూరల్ మండలం పైదూరుపాడు గ్రామానికి చెందిన బత్రి నాగ దుర్గారావు ఇటీవల వచ్చిన వరదలకు చిక్కుకుపోయి ప్రమాదవశాత్తు చనిపోయారు.రాష్ట్ర ప్రభుత్వం వరదల్లో చనిపోయిన వారికి ప్రకటించిన ఆర్థిక సహాయం రూ 5 లక్షల రూపాయల చెక్కను ఆదివారం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు, జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ) తో పాటు స్థానిక నాయకులో కలిసి వచ్చి భాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చెక్కను అందజేశారు.ఈ సందర్భంగా దుర్గారావు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ సీనియర్ నాయకుడు
## పెనుమాక వెంకట్రావుకు ఘన నివాళి

**అక్షర విజేత, దేవరపల్లి**



తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామ వైసీపీ నాయకుడు పెనుమాక వెంకటేష్ తండ్రి సీనియర్ వైసీపీ నాయకుడు పెనుమాక వెంకట్రావు నాలుగో వర్ధంతి ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగింది. పూలమాలలతో వెంకట్రావు చిత్రపటానికి వైసీపీ నాయకులు ఘన నివాళి అర్పించారు. కార్యకర్తగా నాయకుడిగా ఆయన పార్టీకి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాపోలు వెంకటకృష్ణ, మహేష్,నాగరాజు, వెంకటలక్ష్మి,శ్రీను,నంబూరి రామారావు, మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## నల్లజర్ల తాసిల్దార్ కృష్ణారావు

**భారీ వర్షాలకు ఎర్ర కాలువ పరివాహక ప్రాంతాలు పరిశీలన**



**అక్షర విజేత, నల్లజర్ల**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ నల్లజర్ల మండలం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అనంతపల్లి లో ఎర్రకాలువ పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన నల్లజర్ల తాసిల్దార్ కృష్ణారావు. ఉదయం మీద సాయంత్రం నాటికి కొంచెం పెరిగిందని ప్రస్తుతానికి ఆ ప్రాంతంలో ఉండే వారికి ఎటువంటి ఇబ్బంది లేదని తెలియజేశారు .



కాకపోతే వర్షాలు ఎక్కువ అయితే ఎర్రకాలువ నీరు వదిలే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రజల తగు జాగ్రత్త గా ఉండలని ఆయన సూచించారు తాసిల్దార్ వెంట అనంతపల్లి విఆర్ఓ శ్రీనివాస్ రామారావు పాల్గొన్నారు

# వరదలో కూడా బురద రాజకీయాలు

**వరదలో కూడా బురద రాజకీయం చేయడం జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని ఇతువు పలికారు**

**- జగన్ సొంత పత్రిక, ఛానల్ ద్వారా చంద్రబాబుపై దుష్ప్రచారం**

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

బుడమేరు పాపం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఫల్యమేనని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఒక శాపంలా పరిణమించాడని కాలవ విమర్శించారు.గత పాలకుల పాపాలే ఈ రోజు విజయవాడ ప్రజలకు శాపాలుగా పరిణమించాయని విమర్శించారు. కాబట్టి ఇంత పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పటికే బుడమేరు వాగు ఉధృతి వల్ల విజయవాడలో దాదాపు రూ. 6,880 కోట్లు నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు కాలవ తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినప్పుడు రాజకీయ నాయకులు ప్రజలకు అండగా, బాసటగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.అయితే జగన్మోహన్ రెడ్డి అడుగడుగునా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై విషం చిమ్ముతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అనుకుని ఉన్న విజయవాడ నగరం వరదలకు అతలాకుతలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. బుడమేరు పొంగి పొరలి ప్రవహించిన కారణంగా ఊహించని ఉత్పాదం ఎదురైందని పేర్కొన్నారు. బుడమేరు నీళ్లు వేల క్యూసెక్కులు విజయవాడ నగరంలోకి ఒక్కసారిగా వచ్చిన కారణంగా చాలా ప్రాంతాలు ముంపునకు గురైనట్లు పేర్కొన్నారు.పీకల్లోతు నీటి నుంచి కొంత మంది తెగించి బయటపడ్డారన్నారు. ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు సహజంగా మానవత్వంతో స్పందించడం సహజమన్నారు. అయితే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరదలో కూడా బురద రాజకీయాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. తనను ఓడించిన ప్రజల పైన కక్ష సాధించుకోవడానికి వరద విపత్తును అవకాశంగా ఎంచుకున్న నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డి దని ధ్వజమెత్తారు. ఆపదలో ఉన్న బాధితులకు జగన్మోహన్ రెడ్డి అండగా నిలబడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలకు



ఆయన సహకరించకుండా విమర్శించడం సరికాదన్నారు.బుడమేరు ఆధునీకరణ కోసం, గట్లను పటిష్టం చేయడంతో పాటు ఆ నీటిని దాదాపు 37 వేల క్యూసెక్కుల నీరు వచ్చిన నేరుగా కృష్ణ నదిలో చేరే విధంగా 2017-18 లో చంద్రబాబు నాయుడు రూ. 220 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వాటిని నిలిపివేశారని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తెలిపారు

# వరద బాధితులను ఆదుకుందాం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాయదుర్గం నియోజకవర్గం లోని ప్రజలు, దాతలు, వ్యాపారస్తులు ముందుకు రావాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పిలుపునిచ్చారు పట్టణంలోని ఆయన స్వగృహంలో ఆదివారం మీడియా సమావేశంలో నిర్వహించి మాట్లాడారు. విజయవాడ వరద బాధితులను అన్ని విధాల ఆదుకోవడానికి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కాలవ పేర్కొన్నారు. వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన వంతు సహాయంగా రూ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకోవడానికి రాత్రింబగళ్లు నిద్రాహారాలుమని కలెక్టరేట్లో ఉంటూ కృషి చేస్తున్నారన్నారు. విజయవాడ వరద ప్రాంతాల్లో చిక్కుకొని కష్టాల్లో ఉన్న ప్రజల నాదుకోవడానికి చంద్రబాబు నాయుడుకు అందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు టిడిపి నాయకుడు సిమెంట్ సీను తదితరులు



# వరద బాధితులకు పెద్ద ఎత్తున నిత్యావసరాలు పంపిణీ

అక్షర విజేత మైలవరం ప్రతినిధి

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి వరద బాధితులకు రేషన్ నిత్యావసర వస్తువులను అందజేసిన మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు.ఆదివారం నాడు మంత్రి మనోహర్, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు,జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ) స్థానిక కూటమి నాయకులతో కలిసి ఇబ్రహీంపట్నం లోని ఫెర్రి, ఆర్టీసి కాలనీ తో పాటు పలు ప్రాంతాల్లో వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అదేశాలతో చిట్టచివరి వరద బాధితుడి దాకా నిత్యావసర సరుకులు అందచేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక నాయకులు సహకారంతో నిరంతరాయంగా వరద భాధితులకు సరుకులు పంపిణీ జరుగుతుందని తెలిపారు.ఇంతటి పకృతి విపత్తును సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు తమ సమర్ధతతో ఎదుర్కొంటూ నిరంతరం ప్రజలకు అండగా నిలిచారని సియం చంద్రబాబు, సారధ్యం లో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.వరద



భాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు ప్రజలకు భరోసా ఇచ్చారు.

# నియోజకవర్గంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం

**కొన్ని వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**



అక్షర విజేత, నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం. ఉదయం నుండి భక్తులు విగ్నేశ్వర ఆలయం వద్ద కు చేరుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.నల్లజర్ల మండలంనల్లజర్ల లో వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.. తాతిన సత్యనారాయణ, రావూరి రమణ అలియాస్ శ్రీమంతుడు, ఆలపాటి రామకృష్ణ, నాదేళ్ల శ్రీరామ్ తదితర దేశం నాయకులు పాల్గొన్నారు.స్వామి వారికి నిర్వహించే ప్రత్యేక పూజాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి...

# వినాయక చవితి పండగ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం :- కన్నా వెంకటేష్

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో రజిని చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యం లో రామగిరి యువత ,అంబేద్కర్ కాలనీ పెద్దలు, యూనిక్ స్టార్స్ టీం సహకారంతో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 50 మంది యువకులు పాల్గొన్నారు విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్, మాట్లాడుతూ పండగ అంటే మనం జరుపుకోవడం కాదు మన చుట్టూ ఉన్న వారికి ఆపదలో ఆదుకోవడం అనే నిదానంతో ఈ యొక్క మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అని తెలిపారు ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు నరేష్ మాట్లాడుతూ మన రక్తదానం మరొకరు ప్రాణదానం అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమం చేయడం జరిగింది రామాంజనేయులు మాట్లాడుతూ ఈ యొక్క రక్తాన్ని అనంతపూర్ లో ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు ఇవ్వడం జరిగింది ముఖ్యంగా తలసేమియా చిన్నారులకు మరియు డయాలసిస్ బాధ్యతలకు ఈ యొక్క రక్తాన్ని భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రామాంజనేయులు ,నరేష్, నాగభూషణ, ఆంజనేయులు, మరియు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం

అక్షర విజేత చిలకలూరిపేట స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక చౌత్ర సెంటర్ నందు గల ఆర్యవైశ్య సంఘ కార్యా పాత్రికేయులకు సన్మానం లయం నందు శనివారం సాయంత్రం పట్ట ణ పాత్రికేయులకు సన్మానం కార్యక్రమం చేశారు. సన్మాన గ్రహీతలు వార్త పేపర్ విలేఖరి మురికిపూడి ప్రసాద్,ప్రజాశక్తి పేపర్ విలేఖరి.పిట్టల శ్రీనివాసరావు కు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ లో వివిధ హెూదాలలో ఉన్న వారు మాట్లా డుతూ నిర్భయంగా సమస్యలను వెలు గోలికి తెచ్చి వాటి పరిష్కరం కొరకు కృషి చేసే వారే విలేఖర్లు అన్నారు. వారికి పూర్ట్ అండగా ఉంటా మన్నారు. ఈ కార్యక్రమం లో కొలిశెట్టి.శివ సుబ్రహ్మణ్యం ఏ.వి. సత్య నారాయణ, ఎస్.సుబ్బారావు, మద్ది అప్పా రావు, గురునాథం,ఐత. వెంకట ప్రసాద్, మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చేంజ్ ఫర్ సొసైటీ టీం జాతీయ కర్ణాటక సేవారత్న బెంగుళూరులో పురస్కారంకు ఎంపిక

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

రాయదుర్గం చేంజ్ ఫర్ సొసైటీ ఆర్గనైజేషన్ పేరుతో కళ్యాణదుర్గం అనంతపురం జిల్లా తో పాటు కర్ణాటక పరిధిలో చిత్రదుర్గం, చెల్లికేర, మొలకళమూరు ఆసుపత్రి లో ఉండే పేషెంట్ లకు రక్త దానం చేయిస్తూ,పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ రక్తదానం,అన్నదానం,వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు, చదువులకు చిన్నారుల దత్తత, క్షయ మరియు పాజిటివ్ వ్యాధిగ్రస్తుల దత్తత, యాచకులకు నిరసనలకు వస్త్రాలు మరియు అన్నదానం, ఇలాంటి పనులు ఆదర్శవంతమైన కార్యక్రమాలను సమాజానికి అందిస్తున్న చేంజ్ ఫర్ సొసైటీ ఆర్గనైజేషన్, గుర్తించి బెంగుళూరు స్వచ్ఛందా సంస్థ అయినా సోమలరాజు ఆర్గనైజేషన్ వారు బెంగళూరు లో మా కార్యక్రమంలో భాగస్వామ్యం అయి తీసుకోవాలి అని ప్రకటన ద్వారా ఫౌండేషన్ అధ్యక్షులు శివరాజు ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రోత్సాహంగా భావిస్తున్నామని రాబోయే రోజుల్లోమరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని మేము అందుకోబోయే పురస్కారాలుఅన్ని సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి దాతలకు, ప్రోత్సహించు సమాజసేవకులకు, ప్రతి ఒక్కరికి అంకితమని తెలిపారు.బెంగుళూరు సొసైటీ సభ్యులు 14వ తేదిన ఈ పురస్కారం అందుకుంటున్నారు



# చెరువుల గండ్లను పూడ్చివేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలుద



అక్షర విజేత మైలవరం ప్రతినిధి


ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గ పరిధిలో చెరువుల గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదికన విస్తృతంగా చర్యలు చేపట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.ఈ మేరకు గుత్తేదారులు ఎస్.ఈ పి.ఎల్ కృష్ణమోహన్, మరో కాంట్రాక్టర్ శివశంకర్ కి ప్రభుత్వం ప్రత్యేకంగా బాధ్యతలను అప్పగించిన్నట్లు పేర్కొన్నారు.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆకువాని చెరువుకు పూడ్చివేత పనులను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఇప్పటికే గండిని పూడ్చివేయించారు.మైలవరం నియోజకవర్గంలో హవేలి ముత్యాలంపాడుతో పాటు వివిధ గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. చెరువుల గండ్లు పూడ్చివేత పనులను స్వయంగా పర్యవేక్షించారు.ప్రజలతో పాటు, రైతు సోదరులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులందరూ చెరువులకు పడిన గండ్లను పూడ్చివేతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే క్రమంలో అందరూ బాధ్యతయుతంగా ఉండాలన్నారు.

# దుకాణంలో చోరీ

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామ సమీపంలోని సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు దుకాణం వెనుక వైపు ఉన్న రేకులను కత్తిరించి లోనికి ప్రవేశించారు. అనంతరం దుకాణంలోని రూ.50 వేల విలువగల సిగరెట్ బండిల్స్, సబ్బులు, ఇతర విలువైన వస్తువులు, నగదు దోచుకెళ్ళినట్లు యజమాని రామాంజనేయులు తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.






# గృహ ప్రవేశ వేడుకల్లో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప



అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ఆయన ఆ సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు మీడియా సలహాదారులు తలారి మల్లయ్య మిత్రులతో కలిసి ఈ వేడుకలకు హాజరయ్యారు. కర్ణాటక చిత్రదుర్గం జిల్లా చెళ్ళికెరె పట్టణానికి చెందిన రాజేశ్వరి, రేవన్న దంపతులు ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొని దంపతుల తో పాటు కుమారులు సంజు, శ్రవణ్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కష్టానికి భగవంతుడు ఫలితం ఇచ్చారని ఆ భగవంతుని కృపతోనే జీవనం సాగించాలని వారికి తెలిపారు. అనంతరం గృహ ప్రవేశ పూజల్లో పాల్గొని వారి ఆతిథ్యం స్వీకరించారు.ఈ వేడుకల్లో ఆయన మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, రఘునాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

# ఆర్కిటెక్చర్ లో ద్వితీయ శ్రేణి సాధించిన బలుసు మెహర్ శ్రీ రామకృష్ణ




అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గదేవరపల్లి మండల లో పల్లంట్ల గ్రామంనికి చెందిన విద్యార్థి బలుసు మెహర్ శ్రీ రామకృష్ణ మహత్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలికట్, బి.ఆర్ .క్ , ఆర్కిటెక్చర్ ఈ భాగంలో ద్వితీయ శ్రేణి సాధించినారు. సెప్టెంబర్ 7వ తేదీ నిర్వహించిన 20వ కాన్వకేషన్ లో ఎన్.ఐ.టి డైరెక్టర్స్ మరియు హెచ్. ఓ .టి చేతుల మీద పట్టా అందించినారు ఈ సందర్భంగా వారు అభినందించినారు. మరియు గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యాసం చేసి ఆర్కిటెక్చర లో జాతీయస్థాయి లో మొదటి స్థానంలో ఉన్న ఎన్.ఐ.టి, కాలికట్ లో మెరిట్ తో ఫ్రీ సీట్ తగ్గించుకొని ఐదు




# కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

అక్షర విజేత, కొవ్వూరు

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత.కొవ్వూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ టీవీ రామారావు జన్మదిన వేడుకలు ఆదివారం ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. టివి రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు , టుమెన్ కమిటీ సభ్యులు, టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న దేశం నాయకులు

అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. దేవరపల్లి మెరక వీధిలో ఉన్న వరసిద్ధి వినాయకఆలయంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆంద్రూ అనిల్. తెలుగుదేశం నేత గన్ని మని హరికృష్ణ, ఉప్పులూరి రామారావు, యాగంటి వెంకటేశ్వరరావు, వైసిపి నేత దుగ్గిన సూర్యచంద్రరావు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు



# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అక్షర విజేత బనగానపల్లె,**

నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఘనంగా వినాయక చవితి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. వినాయక చవితి పండుగ 2వ రోజు బొజ్జ గణపతయ్యకు అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి ప్రసాదాన్ని ప్రజలకు అందజేయడం జరిగింది. అందులో భాగంగా బనగానపల్లె పట్టణ మరియు మండల కమిటీ వారు మండలంలోని యాగంటి పల్లె, మీరాపురం,మాదాసుపల్లె, పాతపాడు జోలాపురం, బనగానపల్లె పట్టణంలోని పలు బొజ్జ గణపతయ్య విగ్రహాలను మరియు తదితర గ్రామాల వినాకమయ్య మండపాల వద్దకు వెళ్లి పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పండుగ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని గ్రామ కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే గ్రామాలలో రేపు నిమజ్జన కార్యక్రమం ఉంటుందని, గణపతి నిమర్జనం కు కావలసిన అన్ని వసతులను పూర్తి చేశామని మండల మరియు పట్టణ



కమిటీ సభ్యులు తెలిపారు.మండపాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, టంగుటూరు సీనయ్య, నొస్సుం నాగేందర్ రెడ్డి,టీచర్ నాగరాజు, నాగేష్,మల్లేశ్వర్ రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించాలి డీఆర్వోకు వినతిపత్రం

## అఖిల భారత యువజన సమైక్య సమితి ఏఐవైఎఫ్

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో విలేజ్ హెల్త్ క్లీనిక్లకు సంబంధించి అనంతపురం పరిధిలోని రుద్రంపేటలో ఒక్కటి మరియు కళ్యాణ్ దుర్గం సంబంధించి కుందిర్పి మండలం నూతిమడుగు గ్రామంలో కంబదూరు మండలం ఏనుములదొడ్డి గ్రామంలో ఒకటి గార్లదిన్నె మండలం ఎర్రగుంట్ల గ్రామంలో ఒకటి రాయదుర్గం తాలూకా గుమ్మగట్ట మండలం తాళ్లకెర గ్రామంలో రెండు విలేజ్ హెల్త్ క్లీనిక్లు ప్రారంభమైన ఇప్పటివరకు ఎలాంటి పనులకు నోచుకోలేదు పునాది గోడలకీ లక్ష రూపాయలు కూడా ఖర్చు కానీ దానికి నాలుగు లక్ష రూపాయలు అధికారులు చెప్తున్నారంటే ఉన్నతస్థాయి అధికారులే ఆలోచించాలిలిగత పాలకులు నిధులు మల్లించారు అనే ఆలోచనలు వ్యక్తం అవుతున్నాయి ఇవి ఒక్కటే కాకుండ జిల్లా వ్యాప్తంగా వీటి పై సమగ్ర విచారణ చెప్పటి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు మొదలు పెట్టాలని తెలిపారు ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా కావచ్చు జిల్లా వ్యాప్తంగా కావచ్చు రకరకాల వ్యాధులతోన డెంగ్యూ మలేరియా వ్యాధులతోను మరియు రకరకాల వ్యాధులతో స్థానిక ప్రజలు పట్టణాలకు విద్యార్థులు కావచ్చు వృద్ధులు కావచ్చు వితంతువులు కావచ్చు ప్రతి ఒక్కరు సమయానికి వైద్యం అందక ప్రాణాలు వదలవలసిన పరిస్థితి ఉంది ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రకరకాల వ్యాధులతో ప్రజలు చనిపోతున్నారు ఇలాంటి పరిస్థితుల్లో గ్రామస్థాయి ఆరోగ్య కేంద్రాలు ప్రతిపాదనలు వచ్చినప్పటికీ ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టక్క మంగళం పడుతూ స్థానిక అధికారులు వీటిపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూన్నారు ప్రజల ప్రాణాలతో



ఆడుకుంటున్నారు గత వైసిపి ప్రభుత్వం లో ఏవైతే గ్రామస్థాయి ఆరోగ్య కేంద్రాలకు అనుమతులు లభించాయో వాటిని పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకొని స్థానిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లను ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యాన్ని అందజేసేలాగా చూడాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ గా కోరుతూ డీఆర్వో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేష్.ఏఐవైఎఫ్ అనంతపురం నగర అధ్యక్షులు శ్రీనివాసులు ఏఐవైఎఫ్ నాయకులు మోదీన్ భాష అభి దివాకర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జగన్ తలకిందులుగా తపస్సు చేసిన అబద్ధాల్ని నిజం చేయలేడు: ప్రత్తిపాటి

## విజయవాడలో వరద సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట

విజయవాడ వరదలకు కారణాలు, ముంపు బాధితులకు అందుతున్న సాయంపై వైకాపా అధ్యక్షుడు జగన్ తలకిందులుగా తపస్సుచేసిన అబద్ధాల్ని నిజం చేయలేడన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇవాళ ముఖ్యమంత్రి సహా రాష్ట్రం మొత్తం తమ ఇంట్లోనే ఆపద వచ్చినట్లు ఆందోళనకు గురై విజయవాడ ప్రజలకు చేస్తుంటే జగన్ మాత్రం మానవత్వం మరిచి కుటిల రాజకీయాలు చేస్తున్నాడన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 45వ డివిజన్‌లో వరద సహాయ చర్యలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి దగ్గరుండి పర్యవేక్షిస్తు న్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పలు ప్రాంతాల్లో వరద తగ్గడంతో సహాయ చర్యలు మరింత ముమ్మరం చేశామన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి స్థానిక సితార కూడలి, జోజినగర్, కబేళా సెంటర్, తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అందించా ల్సిన సాయం, అవసరాలపై సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు ఆహారం, తాగునీరు, పాలు, బిస్కెట్లు, కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరకులు, వైద్య సేవలు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారన్నారు ప్రత్తిపాటి. ముంపు బాధితులతో నేరుగా మాట్లాడి అందుతున్న సాయం, దానిపై వారి సంతృప్త స్థాయిని కూడా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. అనారోగ్య బాధితులకు వైద్య సేవలు అందించడంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, సున్నం పిచికారీ చేపట్టినట్లు కూడా తెలిపారు ప్రత్తిపాటి. 45వ డివిజన్‌లో పరిస్థితిని పరిశీలించేందుకు వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడికి అక్కడ అందుతున్న సహాయ చర్యలను వివరించారు. బాధితులకు బియ్యం, నిత్యావసర సరకుల పంపిణీ సజావుగా సాగాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. వరద మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో బాధ్యులైన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద ముంపులో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. సీఎం చంద్రబాబు వరద వచ్చిన నాటి నుంచి ఇంటికి కూడా వెళ్లకుండా క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని, ఏడు పదుల వయస్సులోనూ యువకుడిలా ఆయన చూపిస్తున్న వేగమే తమందరికీ స్ఫూర్తినిస్తోందన్నారు. ఒకరకంగా పదిమందికి మంచిచేయాలనే సంకల్పంతో పాటు చంద్రబాబు ప్రేరణతోనే నాయకులంతా ప్రజలకు అండగా నిలుస్తున్నారని, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సహాయక చర్యల్లో పాల్గొంటూ మేమున్నాం అనే భరోసా ప్రజలకు కల్పిస్తున్నారని తెలిపారు. విజయవాడ ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పకుండా న్యాయం చేస్తారని స్పష్టం చేశారు.



# నేషనల్ స్కాలర్షిప్ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు:- డీఈవో



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం :-నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష దరఖాస్తుకు ప్రభుత్వం ఈ నెల 17వ తేదీ వరకు గడువు పొడగించినట్లు డీఈఓ వరలక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి ఈ ఏడాది డిసెంబరు 8న ఈ పరీక్ష తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి నుంచి వరుసగా నాలుగేళ్లు ఏడాదికి రూ. 12 వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

# నియోజవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు

**జనజీవనం అస్తవ్యస్తమైంది అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ పశాంతి**

**అక్షర విజేత, దేవరపల్లి**



తూర్పుగోదావరి జిల్లాగోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో. శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా తయారయింది.. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షపునీరు, డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వర్షాపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు ఆందోళన అనంతపల్లి వద్ద ఎర్రకాలువ పరివాహక ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు జారీ చేశారు. ఆయా తహసీల్దార్ లు అప్రమత్తం చేస్తున్నారు. ఆదివారం సైతం మండల కార్యాలయంలో విధులు నిర్వహించి సమాచారాన్ని అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

కళ్యాణదుర్గం నియోజవర్గం:-కంబదూరు మండలం నూతిమడుగు గ్రామానికి చెందిన హారిక అనే వివాహిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## కొర్లయ్యపేట హనుమాన్ సెంటర్లో " శ్రీ వరసిద్ధి వినాయక "
## ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అక్షరవిజేత,పాయకరావుపేట.**
మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ కొర్లయ్యపేటలో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని " శ్రీ వరసిద్ధి వినాయక " ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ సెంటర్ వద్ద ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా హనుమాన్ సెంటర్లో ఘననాధుడి భారీ విగ్రహాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ రోజు తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవ మండపం వద్దకు విచ్చేసి లంబోదరుడిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో " శ్రీ వరసిద్ధి వినాయక " ఉత్సవ కమిటీ సభ్యులు దైలపల్లి బాపూజీ, మైలపల్లి పెద్ద కాసులు, మైలపల్లి శ్రీనివాస్, మైలపల్లి చిన్న కాసులు, మేరుగు సంజీవ్, సింగిరి రమణ, మైలపల్లి శివాజీ, వంకా ధనబాబు, పిరిమళ్ల అమ్మోరియ్య, సూరాడ అప్పలరాజు, పిరిమళ్ల దేవుడు, పిర్ల రమణ, మైలపల్లి అప్పలరాజు, పిరమళ్ల వెంకట సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వినాయక చవితి నవరాత్రి మహెూత్సవాలను ఉత్సవ మండపం వద్ద సూరాడ దేవుడు ఆధ్వర్యంలో వినాయకుడికి పూజా కార్యక్రమాలు, ధూప దీప నైవేద్యాలు నిర్వహిసామని



ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## రాజానగరంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అక్షరవిజేత,పాయకరావుపేట.**
మండలంలోని వెంకటనగరం పంచాయతీ రాజానగరంలో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని " శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ గ్రామ అభివృద్ధి కమిటీ " ఆధ్వర్యంలో రామాలయం వద్ద ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజానగరం గ్రామంలో గతంలో వినాయక చవితి పండుగ సంధర్భంగా సుమారు ఆరు, ఏడు వీధుల్లో గణనాథుని మండపాలు ఏర్పాటు చేసుకొని ఆయా వీధుల్లోని ప్రజలు ఉత్సవాలు జరుపుకొనేవారు. అయితే ఈ ఏడాది గ్రామంలో ఒకే చోట రామాలయం వద్ద గణేశుని ఉత్సవాలు గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా జరుపుకోవాలని " శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ గ్రామ అభివృద్ధి కమిటీ " సభ్యులు తీర్మానించారు. దీనికి గ్రామస్థులు అందరూ అంగీకరించడంతో రామాలయం వద్ద లంబోదరుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వినాయకుడి భారీ విగ్రహాన్ని రామాలయం వద్ద ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు మండపం వద్దకు చేరుకొని తమ కోరిన కోర్కెలు తీర్చే ఏకదంతుడుకి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ



పెద్దలు, గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఈ వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఏఏఏ

## యువతి దారుణ హత్య
## నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం :-గుమ్మఘట్ట మండలంలోని శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన సరిత అనే యువతి దారుణ హత్యకు గురైంది అత్యంత బాధాకరమని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి ఆయన శిరిగేదొడ్డి గ్రామానికి వెళ్లి మృత



దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ప్రేమ పేరుతో సదరు యువతి నిండు జీవితాన్ని పోగొట్టుకోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి ఆవేదన వ్యక్తం చేశారు. యువతి హత్యపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి నిందితుడికి



కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు. యువతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరచారు.

## ఘనంగా నిమజ్జన కార్యక్రమాలు

**రామసముద్రం. సెప్టెంబర్ 8 అక్షర విజేత.**
వినాయక చవితి సందర్భంగా మండలంలో పలువురు గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి ప్రతిమలను ఆదివారం నిమరజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. డీజే పాటలతో గ్రామాలలో పెద్ద సంఖ్యలో రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గత రెండు రోజులుగా పూజలు అందుకున్న స్వామి వారిని గంగమ్మ గుడి చేర్చారు. కమ్మవారిపల్లి, శ్రీరాములపల్లి, జక్కవారిపల్లి, కనగాని, మొదలకు గ్రామాలలో నిర్వహించారు.







## పల్లకి ఉత్సవం

**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల దేవస్థానం లోకకల్యాణం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.



## బసెల శ్రీనివాసరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన శాసన మండలి సభ్యుల మర్రి రాజశేఖర్



**అక్షర విజేత చెంగిస్కాన్ పేట**
యడ్లపాడు మండలం చెంగిస్కాన్ పేట గ్రామ వాస్తవ్యులు బసెల. శ్రీనివాసరావు ఈరోజు వేకువ జామున స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట చాట్రాజు పల్లి. శ్రీనివాసరావు బసెల. శివరామకృష్ణ బసెల. కృష్ణమూర్తి, బసెల. వెంకటేశ్వరరావు ,తిరువాయిపాటి. శ్రీను ఆదిత్య తదితరులున్నారు

## ఉప్పలపాటి నాగూర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన శాసనసభ్యులు మర్రి రాజశేఖర్

**అక్షర విజేత పోతవరం**
చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామ వాస్తవ్యులు ఉప్పలపాటి నాగుర్ మీరా కుమారుడు నాగూర్ బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేయుచున్నారు. సెలవుల కారణంగా వర్క్ ఫ్రం హెూం చేస్తూ పోతవరం నుండి చిలకలూరిపేటకు వచ్చు క్రమంలో నిన్న 52 ఎకరాల వద్ద బైక్ యాక్సిడెంట్ జరిగి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పోతవరంలోని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితో సుభాని , మాలిక్ , నాగూరు ,వలి , బాషా , నాగూర్ జానీ తదితరులు ఉన్నారు.





## వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దు..



**అక్షరవిజేత, జేపీ చండీగఢ్:** కాంగ్రెస్ పార్టీలో చేరిన ఒలింపిక్ రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ చీఫ్, బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌కు ఆ పార్టీ వార్నింగ్ ఇచ్చింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వారిపై ఎలాంటి ప్రకటనలు చేయవద్దని సూచించింది. బ్రిజ్ భూషణ్ సింగ్ తమను వేధించినట్లు మహిళా రెజ్లర్లు గత ఏడాది ఆరోపించారు. వారు చేపట్టిన నిరసనకు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా నేతృత్వం వహించారు. సెప్టెంబర్ 6న వారిద్దరూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హర్యానా ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. కాగా, వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఎన్నికల్లో పోటీ చేయడంపై బ్రిజ్ భూషణ్ స్పందించారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామని వారు అనుకుంటే పొరబడుతున్నట్లే. హర్యానాలోని ఏ అసెంబ్లీ స్థానంలోనైనా వారు పోటీ చేయవచ్చు. అయితే చిన్నస్థాయి బీజేపీ అభ్యర్థి వారిని ఓడిస్తారు' అని అన్నారు. మరోవైపు రెజ్లింగ్‌లో పేరు తెచ్చుకుని ప్రసిద్ధి చెందిన వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరిన తర్వాత కనుమరుగవుతారని బ్రిజ్ భూషణ్ విమర్శించారు. 'వారు (పునియా, ఫోగట్) పావులు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ హుడా, కాంగ్రెస్, కాంగ్రెస్ కుటుంబం వారిని పావుల్లా వాడుకుంటున్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్‌పై పట్టు కోసం బీజేపీ, దాని భావజాలంపై దాడి చేసేందుకు ఇదంతా కుట్రపన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌తో కూడిన ఈ బృందం ఈ పనులు చేయిస్తున్నారు' అని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఆయనకు వార్నింగ్ ఇచ్చింది. వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పేర్కొంది.